# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 18.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 262 ‖ వెల (Price) రూ.6.50

చవితి

మంగళవారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 6-26. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి రాత్రి 10-10 వరకు. నక్షత్రం: స్వాతి సాయంత్రం 5-51 వరకు. వర్జ్యం: రాత్రి 12-09 నుంచి రాత్రి 1-57 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-55 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-47 నుంచి ఉదయం 9-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-12 నుంచి రాత్రి 11-59 వరకు. అమృతకాలం: ఉదయం 8-55 నుంచి ఉదయం 9-44 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## 16.35 లక్షల కోట్లు రైటాఫ్




పదేండ్లలో బ్యాంకులు రద్దు చేసిన బకాయిల మొత్తం

పార్లమెంట్‌లో ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మల

› 8

## కాంగ్రెస్ గ్యారెంటీలతో ఆర్థిక సంక్షోభమే



ఉచిత హామీల కోసం అడ్డగోలుగా అప్పులు

- కాంగ్రెస్ సర్కారు విధానాలతో కర్ణాటక నాశనం
- ఉద్యోగాలు లేవు.. అభివృద్ధి పనులు అసలే లేవు
- దిద్దుబాటు చర్యలు లేకుంటే చివరకు దివాలానే
- ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ హెచ్చరిక

› 10

## తులం బంగారం ఇవ్వట్లే!

మేం చెప్పిన కల్యాణమస్తు పథకం అమలు కావట్లే

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లనే కొనసాగిస్తున్నం

ఆ పథకాలకు సంబంధించిన బిల్లులే చెల్లిస్తున్నం

శాసనమండలిలో మంత్రి పొన్నం స్పష్టీకరణ



హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు మంత్రులు, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేస్తున్నప్పుడు ప్రజలు నిలదీస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన తులం బంగారం మాట సంగతేంటని అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ చెప్పిన తులం బంగారం కథ ఉత్తముచ్చటేనని తేలిపోయింది. ఈ విషయాన్ని ప్రభుత్వమే స్పష్టం చేసింది. సోమవారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పలు ప్రశ్నలు సంధించారు. 'రాష్ట్రంలో పేద › 4వ పేజీలో

## సండే కదా.. సైట్ పనిచేయలే!

విదేశీ విద్యాపథకం అప్లికేషన్ల అప్‌డేట్‌పై మంత్రి

స్కీమును ఆపివేయలేదని చెప్పేందుకు యత్నం

లబ్ధిదారుల జాబితా ఇంకెప్పుడిస్తరు?: గంగుల

పొంతన లేని జవాబు చెప్పిన మంత్రి సీతక్క



హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు చెప్తున్న సమాధానాలు తీవ్రమైన చర్చకు దారితీస్తున్నాయి. పొంతనలేని జవాబులు చెప్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు సభ జరుగుతున్న సమయంలోనే మరోవైపు సోషల్ మీడియాలో నెటిజన్లు, తెలంగాణవాదులు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎవరైనా మాట్లాడుతున్నారంటే చాలు, మళ్లీ ఆణిముత్యం లాంటి వ్యాఖ్య ఏదో రాబోతున్నదంటూ కొందరు ఎద్దేవా › 4వ పేజీలో

## కాళేశ్వరం బరాజ్‌లు సేఫ్!

కూలిపోతాయన్న ప్రచారంలో వాస్తవం లేదు

మండలిలో మంత్రి ఉత్తమ్ లిఖితపూర్వక జవాబు

ప్రాజెక్టు పనికిరాదంటూ ఇన్నాళ్లూ కాంగ్రెస్ ప్రచారం

వాస్తవాలను అంగీకరిస్తూ సర్కార్ ప్రకటన



హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): 'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పూర్తిగా తెరిచిపెట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) చెప్పింది. బరాజ్‌ల్లో నీటిని నిల్వ చేయకూడదని, ఒకవేళ నిల్వ చేస్తే అవి కూలిపోతాయని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టంగా తేల్చిచెప్పింది..' ఇవీ సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో కాళేశ్వరం బరాజ్‌లపై చేసిన వ్యాఖ్యలు. ఆయనే కాదు, ఇతర మంత్రులు, ప్రభుత్వ పెద్దలు కూడా పదే పదే చెప్పిన మాటలివి. ఇదే సాకుగా చూపుతూ బరాజ్‌లను › 5వ పేజీలో

# బీసీ బిల్లుకు బీఆర్ఎస్ జై

## విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% కోటా

## రెండు బిల్లులకు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ ఆమోదం

బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపిన బీఆర్ఎస్

పార్లమెంట్‌లోనూ కలిసి వస్తామని వాగ్దానం

ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సూచన

బీజేపీ, ఎంఐఎం, సీపీఐ కూడా మద్దతు

అడ్డంకులేవీ లేకుండా చూడాలని సూచన

అందరం వెళ్లి ప్రధానిని కలుద్దామన్న సీఎం

కాంట్రాక్టుల్లోనూ బీసీలకు 42% ఇవ్వండి

బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించండి

సబ్‌ప్లాన్ ప్రకటించండి.. హరీశ్ డిమాండ్

బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెట్టగా.. తొలినుంచీ బీసీల పక్షాన గళమెత్తుతున్న బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. సభ ఆమోదం పొందేందుకు తన వంతు సహకారం అందించింది. బీజేపీ, ఎంఐఎం, సీపీఐ కూడా అసెంబ్లీలో బీసీ బిల్లులకు మద్దతునిచ్చాయి.

హైదరాబాద్, మార్చి 17(నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ బీసీలకు మరోసారి అండగా నిలబడింది. బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని పట్టుబడుతున్న బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సాక్షిగా తన చిత్తశుద్ధిని చాటుకున్నది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంశంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, బీసీ కులగణన చేపట్టాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తూ వచ్చింది. కులగణనలో జరిగిన తప్పిదాలను ఎత్తిచూపుతూ రీసర్వేకు సైతం పట్టుబట్టింది. బీసీ కులసంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించింది. వివిధ వేదికల మీద బీసీల గొంతుక వినిపించింది. ఈ నేపథ్యంలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులను ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. మొదటి నుంచీ బీసీలకు వారి హక్కుల విషయంలో అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీ, ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు › 4వ పేజీలో



## బిల్లుతోనే చేతులు దులుపుకోవద్దు

- కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత రేవంత్‌రెడ్డిదే
- సీఎం ఢిల్లీలో దీక్ష చేస్తే బీఆర్ఎస్ మద్దతు
- తమిళనాడులా శాస్త్రీయ పద్ధతి పాటించాలి
- బీహార్ అశాస్త్రీయ బిల్లును కోర్టు కొట్టేసింది
- తెలంగాణ సర్కార్ బీహార్ బాటలో పోతున్నది
- బిల్లు పార్లమెంటులో ఆగిపోయే ప్రమాదం › 4
- బీసీ బిల్లుపై చర్చలో గంగుల కమలాకర్
- నాడు బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నదే కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ధ్వజం

## గాంధీభవన్ కాదు.. ఇది అసెంబ్లీ!

శాసనసభను అలా నడుపుతామంటే కుదరదు

సభను నడిపించడంలో ప్రభుత్వం విఫలం

సభ్యుల ప్రశ్నలను డిలీట్ చేయడమేంది?

మబ్బుల 3 గంటలకు ఎజెండా పంపుతరా?

ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆగ్రహం

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వాకౌట్



హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): 'ఇది గాంధీభవన్ కాదు.. అసెంబ్లీ. గాంధీభవన్ మాదిరిగా అసెంబ్లీని నడుపుతామంటే కుదరదు. ఒకవేళ మీరు అలాగే నడపాలనుకుంటే మేము సభ నుంచి వెళ్లిపోతున్నాం' అని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ పార్టీ సభ్యులతో కలిసి వాకౌట్ చేశారు. సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడేందుకు అక్బరుద్దీన్ ఒవైసీ ప్రయత్నిస్తుండగా స్పీకర్ జీరో అవర్‌ను ప్రారంభించి పసుపు బోర్డు అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ సభ్యుడికి సమయం ఇచ్చారు. ఈ సందర్భంగా అక్బరుద్దీన్ జోక్యం చేసుకుంటూ › 4వ పేజీలో



చంచల్‌గూడ జైల్లో ఉన్న జర్నలిస్టులు రేవతి, తన్విలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబిత, సునీత, ఎమ్మెల్సీ దాసోజు

## ఆత్మహత్యలు ఆపకుండా అందాల పోటీలా?

### కాంగ్రెస్ పాలనలో రైజింగ్ కాదు.. తెలంగాణ డౌన్ ఫాలింగ్!

### బంగారం లాంటి రాష్ట్రాన్ని రేవంత్ కుప్పకూల్చిండు : కేటీఆర్

- పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ సర్కార్ పాలన
- క్యాన్సర్‌తో పోల్చి తెలంగాణను నాశనం చేసిండు
- రాష్ట్ర ఆదాయం రూ.71 వేల కోట్లు తగ్గిందని ఒప్పుకొని ముఖ్యమంత్రే అప్రూవర్‌గా మారిండు
- డబ్బుల్లేవంటూనే అందాల పోటీలకు 250 కోట్లా?
- రేవంత్ దాటిన రేఖలపై మేమూ మాట్లాడగలం
- మేం నోరిప్పితే ఆయనకు ఇంట్లో అన్నం పెట్టరు!
- తనదాకా వస్తే నీతిసూత్రాలు.. నైతిక విలువలా?
- కేసీఆర్‌పై ద్వేషంతో రైతులపై పగ సాధిస్తున్న సీఎం
- మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ › 5

రాష్ట్రంలో వ్యవసాయం, పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతున్నాయని ప్రభుత్వం గొప్పలు చెప్తుంటే మరి ఆదాయం ఎట్ల తగ్గింది? బంగారం లాంటి రాష్ట్రాన్ని అప్పజెప్తే, క్యాన్సర్ అంటూ మాట్లాడి రేవంత్ సర్వనాశనం చేసిండు. ఏ రంగాల్లో వృద్ధి పెరిగిందో ఈ బడ్జెట్‌లో చెప్పాలె. రాష్ట్రానికి రూ.71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని చెప్పి బడ్జెట్‌కు ముందే రేవంత్ తన నేరాన్ని అంగీకరించి అప్రూవర్‌గా మారిండు.

\- కేటీఆర్



## గోల్డ్-సిల్వర్ మారథాన్

ఆల్‌టైమ్ హైకి బంగారం, వెండి

తొలిసారి తులం పుత్తడి రూ.90,750గా నమోదు

1,02,500 పలికిన కిలో వెండి

ఒక్కరోజే 1,300 చొప్పున పెరిగిన రేట్లు › 8

## మహిళా జర్నలిస్టులకు బెయిల్ మంజూరు

కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్ డిస్మిస్ › 3


అమెరికాలో రోడ్డు ప్రమాదం

## ముగ్గురు తెలంగాణవాసుల దుర్మరణం

రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు

టేకులపల్లికి చెందిన ప్రగతిరెడ్డి, ఆమె కుమారుడు, అత్త దుర్మరణం

మాజీ మంత్రి కేటీఆర్ సంతాపం › 10





## ముగ్గురు రైతుల బలవన్మరణం

నల్లగొండ జిల్లాలో అప్పుల బాధతో తనువు చాలించిన కౌలురైతు

మెదక్ జిల్లా ప్రగతి ధర్మారంలో పొలంలోనే ఉరేసుకొన్న అన్నదాత

జనగామ జిల్లాలో అప్పుల బాధతో పీఏసీఎస్ చైర్మన్ ఆత్మహత్య




తిరుమలగిరి(సాగర్)/రామాయంపేట/రామాయంపేట రూరల్/రఘునాథపల్లి, మార్చి 17: అప్పులబాధ భరించలేక రాష్ట్రంలో ముగ్గురు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలం ఎర్రచెరువు తండాలో అప్పులబాధ తాళలేక కౌలు రైతు బానోతు కైలా(52) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కైలా గతంలో లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. వెన్ను నొప్పి కారణంగా డ్రైవింగ్ మానేసి, పొలం కౌలుకు తీసుకొని పంట సాగు చేశాడు. మిర్చి పంట కోసం రూ.2 లక్షలు అప్పు › 15వ పేజీలో

### ట్రాన్స్‌ఫార్మర్ కష్టాలు



అందని సాగునీరు, ఆపై కరెంటు కష్టాలు.. అన్నదాతకు అగ్నిపరీక్ష పెడుతున్నాయి. లోవోల్టేజీతో తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండటంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్లలో సోమవారం ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగా.. రైతులే పొలాల మధ్యనుంచి అరకిలోమీటరు వరకు మోసుకుంటూ రిపేరుకు తీసుకెళ్లారు.

## హైడ్రా ముసుగులో దందా!

- ఓ వైపు నోటీసులు.. మరోవైపు లావాదేవీలు
- ఫిర్యాదు చేసినా రసీదు ఇవ్వకపోతే ఎలా?
- కమిషనర్ రంగనాథ్ కనీసం ఫోన్ ఎత్తరు
- నా పరిస్థితే ఇట్లుంటే సామాన్యుడి గతేంది?
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీవ్ర విమర్శ



హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): హైడ్రా పనితీరుపై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. హైడ్రాతో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నదని, ఒకవైపు హైడ్రా పేరుతో నోటీసులు ఇస్తారని.. మరోవైపు వాటిపై చర్యలుండవని ఆయన మండిపడ్డారు. శాసనసభ లాబీలో సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 'హైడ్రా పేరుతో లావాదేవీలు జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. మ్యాన్‌హట్టన్ భూ వివాదంపై ఫిర్యాదు చేయడానికి హైడ్రా కార్యాలయానికి వెళ్లాను. నా ఫిర్యాదు స్వీకరించినట్టు రశీదు ఇవ్వాలని హైడ్రా సిబ్బందిని అడిగా. కానీ, వారు రశీదు ఇవ్వలేమని నాతో చెప్పారు. ఇదెక్కడి చోద్యం. రశీదు ఇవ్వకపోతే ఫిర్యాదుపై చర్యలు తీసుకున్నారో.. లేదో ఎలా తెలుస్తుంది? ఇదే విషయమై స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫోన్ చేస్తే ఆయన లిఫ్టు చేయలేదు. ఎమ్మెల్యేనైన నా పరిస్థితే ఇలా ఉంటే ఇక సాధారణ పౌరుల పరిస్థితి ఏంటి? హైడ్రా తీరుతో సీఎం రేవంత్‌రెడ్డికి కూడా చెడ్డ పేరు వస్తున్నది' అని అనిరుధ్‌రెడ్డి తెలిపారు.

## ఊరూరా ఉక్కుపాదం

## కాంగ్రెస్‌ను వీడితే కేసు!

బీఆర్ఎస్‌లో చేరిన 24 గంటల్లోనే స్టేషన్‌కు తరలింపు

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారంటూ కేసు

హెచ్చార్సీకి ఫిర్యాదు చేస్తాం.. సుంకె రవిశంకర్ హెచ్చరిక



కరీంనగర్, మార్చి 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/వేములవాడ : కాంగ్రెస్‌పై అసంతృప్తితో బీఆర్ఎస్‌లో చేరుతున్నవారిపై అధికార పార్టీ నేతలు కక్షగడుతున్నారు. వలసలను ఆపేందుకు పోలీసుల అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లెలో సోమవారం జరిగిన ఘటనే ఇందుకు సాక్ష్యంగా నిలిచింది. ఈ నెల 16న రాజన్న సిరిసిల్ల › 2వ పేజీలో


## రుణమాఫీపై ఫిర్యాదుకు వెళ్తే మాజీ సర్పంచ్ అరెస్ట్

- జగిత్యాల జిల్లా మొగిలిపేటలో అక్రమం
- రైతులతో కలిసి వెళ్తుండగా అదుపులోకి! › 2
- మాఫీ కోసం పోరాడుతామన్న నాగరాజు




## మద్యం ధరలు 18 శాతం పెంపు?

అసెంబ్లీ సమావేశాల తర్వాత ఆమోదముద్ర!



హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): మద్యం ధరలు మరోసారి పెరుగనున్నాయి. రాష్ట్రంలో లిక్కర్ వ్యాపారిగా గుర్తింపు ఉన్న ఉత్తర తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మద్యం సిండికేట్ల రింగులీడర్‌గా ముఖ్యనేతతో చేస్తున్న లాబీయింగ్ తుది దశకు చేరినట్టు తెలిసింది. చీప్ లిక్కర్, మీడియం, ప్రీమియం, విదేశీ దిగుమతి లిక్కర్ ప్రాథమిక ధర (ఇష్యూ ప్రైస్) మీద 18 శాతం పెంచడానికి మౌఖిక హామీ ఇచ్చినట్టు తెలిసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తరువాత › 7వ పేజీలో

## 'రియల్' కుదేల్

జీహెచ్‌ఎంసీలో కళ తప్పిన నిర్మాణ రంగం

పడిపోయిన నిర్మాణ అనుమతుల ఆదాయం

ఈ ఏడాది రూ.900 కోట్లు దాటని రాబడి › 7